క్లుప్తంగా

వెండి, బంగారు ఆభరణాలు అందజేత



కిరీటం, ముక్కుపుడక ఆభరణాలు అందజేస్తున్న కదిరి కుటుంబసభ్యులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలోని ఆలయం దేవతా మూర్తులకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌ సీపీ నాయకుడు కదిరి బాబూరావు కుటుంబసభ్యులు రూ.1.25 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను ఆలయ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం త్రిముఖ దుర్గాదేవి ఆలయంవద్ద జరిగిన కార్యక్రమంలో కదిరి ప్రకాష్‌రావు కుసుమ దంపతులు త్రిముఖ దుర్గాదేవి అమ్మవారికి వెండి కిరీటం, సుంకర వెంకటాద్రి సుజనగార్లు అమ్మవారికి బంగారు ముక్కుపుడకలు సమకూర్చి వాటిని ఆలయ చైర్మన్‌ సిద్ధు రమణారెడ్డికి అందజేశారు. ముందుగా ఆభరణాలతో వచ్చిన దాతలు, కదిరి బాబూరావు కుటుంబసభ్యులను ఆలయానికి ఆహ్వానించి వారిచేత త్రిముఖదుర్గాదేవి అమ్మవారికి, ఆభరణాలకు కుంకుమపూజ, కాలభైరవేశ్వర, నగరేశ్వరస్వామికి అభిషేకం నిర్వహింపచేసి వారికి అర్చకులచేత వేద ఆశీర్వచనంచేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్‌ సిద్ధు రమణారెడ్డి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన పొగాకు బేళ్లు తీసుకురావాలి



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: రైతులు నాణ్యమైన పొగాకు బేళ్లను తీసుకుని వస్తే అత్యధిక ధరలు పొందవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. అన్యపదార్థాలు, గేదు మిక్సు లేకుండా తీసుకురావాలని రైతులను కోరారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 250 పలికింది. తూర్పునాయుడుపాలెం గ్రామానికి చెందిన రైతులు 824 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 737 కొనుగోలు జరిగ్గా, 87 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 250 పలకగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 230. 43 ధర పలికింది. 35 మంది వ్యాపారులు పాల్గొన్నారని శ్రీనివాసరావు తెలిపారు.

19 మంది వలంటీర్లు రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

వెలిగండ్ల: మండలంలోని పలు పంచాయతీల్లో పనిచేసే వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ రామచంద్రరావుకు అందజేశారు. గుడిపాటిపల్లి, రాళ్లపల్లి, వెలిగండ్ల, గోకులంకు చెందిన 19 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు సమర్పించారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థపై ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నందున జగనన్నకు అండగా నిలిచేందుకు రాజీనామా చేశామన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని వేములపాడులో ఓటుహక్కు వినియోగంపై గుడ్‌ హెల్ప్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహమ్మదాపురం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షించారు. అనంతరం మండల రెవెన్యూ సర్వేయర్‌ కాకర్ల రమణయ్య ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. బీఎల్‌ఓలు వెంకటరావు, రాజు, ఎం మోహన్, సురేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గుడ్‌ హెల్ప్‌ ఫౌండేషన్, చైర్మన్‌ ప్రవీణ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

రెండు నామినేషన్‌లు దాఖలు

కందుకూరు: సాధారణ ఎన్నికల నామినేషన్‌లో భాగంగా శనివారం మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. వీరిలో జై భారత్‌ నేషనల్‌ పార్టీ తరఫున కందుకూరు పట్టణానికి చెందిన పాడపాటి శివకుమార్‌ అనే యువకుడు నామినేషన్‌ వేశారు. అలాగే గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం గ్రామానికి చెందిన ఎఇషాక్‌ అనే యువకుడు స్వతంత్ర అభ్యర్థి నామినేషన్‌ పత్రాలను స్థానిక కార్యాలయంలో రిటర్నింగ్‌ అధికారి విద్యాధరికి అందించారు. దీంతో ఇప్పటి వరకు నియోజకవర్గంలో మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసినట్లైంది.

సింగరాయకొండను మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్‌



సింగరాయకొండ: పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్‌

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి సుందర నగరంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్‌ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ అన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని మూలగుంటపాడు పంచాయతీ ఆఫీస్‌ రోడ్డులో శుక్రవారం రాత్రి పార్టీ ముఖ్య నాయకుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సురేష్‌ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించానని, సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కు అందజేశానని గుర్తు చేశారు. గ్రామాల్లో గ్రావెల్‌ రోడ్లు వేయించానని, బోర్ల మరమ్మతులు చేయించానని చెప్పారు. అలాగే అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి అభివృద్ధి అంటే ఎంటో రుచిచూపించానన్నారు. విద్యుత్‌ సమస్యల పరిష్కారానికి విద్యుత్‌ స్తంభాలు వేయించానని, విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించి లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించానన్నారు. తాను సింగరాయకొండ లోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గుంతలమయంగా మారిన ట్రంకు రోడ్డు మరమ్మతులు చేయించానని, ఎన్నో సంవత్సరాలుగా రైల్వేస్టేషన్‌ రోడ్డులోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం స్థలానికి హద్దులు నిర్ణయించి ప్రహరీ నిర్మాణం చేయించానని వివరించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని.. తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని తెలిపారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, మంత్రి సురేష్‌ కుమార్తె శ్రిష్టి, ఎంపీపీ కట్టా శోభారాణి, మండల అధ్యక్షుడు, వైస్‌ ఎంపీపీ సామంతుల రవికుమార్‌ రెడ్డి, ఎంపీటీసీ అంబటి ప్రసాద్, దార్ల విజయకుమారి, పార్టీ బీసీ సెల్‌ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, సేవాదళ్‌ రాష్ట్ర కార్యదర్శి చుక్కా కిరణ్‌కుమార్, వడ్డెర కార్పొరేషన్‌ డైరెక్టర్‌ యనమల మాధవి, మిరియం సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మీలో ఒకడిని..ఆశీర్వదించండి



మహిళలకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న దద్దాల

- వైఎస్సార్‌ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

పీసీపల్లి: ' నేను మీలో ఒకడిని..ఆశ్వీరదించండి' అని వైఎస్సార్‌ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ అన్నారు. మండలంలోని బట్టుపల్లి, తలకొండపాడులలో శనివారం వీరంరెడ్డి శివకొండారెడ్డి, బత్తుల కృష్ణారెడ్డిలతో కలిసి గడప గడపకు వైఎస్సార్‌ సీపీ నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ ప్రతి ఇంటికి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకువస్తామని ఇప్పటికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పేదల కోసంనిరంతరం శ్రమించే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పీసీపల్లి మండలంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. మండలానికి వరప్రదాయిని అయిన పాలేటిపల్లి రిజర్వాయర్‌కు కాల్వలు ఏర్పాటు చేసి మండలంలోని వేల ఎకరాలకు సాగు నీరు అందేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్‌ గోపవరపు బొర్రారెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీ కాంతం ఓకేరెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, సచివాలయాల కన్వీనర్‌ శీలం సుదర్శనం, సొసైటీ బ్యాంకు చైర్మన్‌ పోలు జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, భూమిరెడ్డి కొండారెడ్డి, సేవాదళ్‌ అధ్యక్షుడు మూలె రాజశేఖర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, కొండ్రు నరసింహరావు ఉన్నారు.

జగనన్న సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



తిమ్మపాలెంలో ప్రచారం చేస్తున్న మంత్రి సురేష్‌



రామన్నపాలెంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్‌

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌
- చంద్రబాబు కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపు
- ఫ్యాన్‌ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థన

పొన్నలూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జగనన్న సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ ప్రజలను కోరారు. మండలంలోని తిమ్మపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో శనివారం 'పల్లె పల్లెకు సురేష్‌ అన్న సిద్ధం' కార్యక్రమం నిర్వహించి ప్రచారం చేపట్టారు. రెండు గ్రామాల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించి, అడుగడుగునా మంత్రి సురేష్‌కు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మరింతగా అభివృద్ధి చెందాలంటే జనరంజకమైన జగనన్న పాలన కొనసాగాలన్నారు. చంద్రబాబు గతంలో ఆరు వందల హామీల్లో ఒకటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మళ్లీ ఎన్నికల సమయంలో దొంగ హామీలు గుప్పిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ మేలు జరగాలనే సంకల్పంతో నవరత్న పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి ప్రతి కుటుంబ జీవన పరిస్థితులను మెరుగుపరిచారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి అవినీతి, అక్రమాలకు చంద్రబాబు పెద్దపీట వేస్తే, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్‌ వ్యవస్థ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించారన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ప్రజలకు ఏమి చేయకుండా జన్మభూమి కమిటీలతో ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. ప్రతి పేదవాని కుటుంబం మరింతగా అభివృద్ధి చెందాలంటే రానున్నఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

చంద్రబాబు కుయుక్తులను తిప్పికొట్టాలి

ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు పన్నుతున్న కుట్రలు, కుయుక్తులను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. జగనన్నను హత మార్చాలని చంద్రబాబు టీడీపీ కార్యకర్తలతో రాయితో దాడి చేయించి పైశాచిక ఆనందం పొందాడన్నారు. చంద్రబాబు నిరంకుశ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తప్పక రాబోవు ఎన్నికల్లో ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెబుతారన్నారు. జగనన్న ఆశీస్సులతో మీలో ఒకడిగా కొండపి నియోజకవర్గానికి వచ్చానని, ప్రజలు ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తానని మంత్రి సురేష్‌ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్‌ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ పిన్నిక యానాది, కుర్రా శ్రీను, బీఎస్‌ రెడ్డి, సిరిగిరి బాలిరెడ్డి, కల్లూరి మాలకొండయ్య, మహేష్‌రెడ్డి, ముళ్ళమూరి వెంకటేశ్వర్లు, అయ్యవార్లు, సురేష్‌ పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే



గడప గడప ప్రచారంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎం కావాలని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చిన అలవలపాడు, లింగారెడ్డి పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం గడప గడపకు వైఎస్సార్‌ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డిదేనన్నారు. ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ గాలిబోయిన ధనుంజయ్, సర్పంచ్‌ నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్‌ శీలం శ్రీనివాసులరెడ్డి, రైతు అధ్యక్షుడు పోలక సిద్దారెడ్డి, యూత్‌ మండల అధ్యక్షుడు మాలీ యాదవ్, గాలిబోయిన అచ్చయ్య, గురవారెడ్డి, కోటిరెడ్డి, తిరుపతిరెడ్డి, రోశయ్య, ఎస్‌కే మస్తాన్, గృహ సారథులు పాల్గొన్నారు.

పామూరు: మండలంలోని మార్కొండాపురం పంచాయతీ పరిధిలోని సోమన్నపల్లి, అంకభూపాలపురం, కాకర్లవారిపల్లి గ్రామాల్లో పార్టీ మండల అ.



కాకర్లవారిపల్లెలో ఎన్నికల ప్రచారంలో నేతలు

ధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ చాంద్‌బాషా, మాజీ వైస్‌ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చప్పిడి అజయ్, ఎలికా అచ్చయ్య, రాగిపిండి సత్యంరెడ్డి, బోడె వెంకటేశ్వరరెడ్డి, రాగిపిండి బాలఅంకిరెడ్డి, పుట్లూరి అంబిరెడ్డి, మాదాల నాగేశ్వరరావు, పెయ్యల రమణయ్య, మట్లే నారాయణ, రామకృష్ణ, కాకర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీలోకి వలసల జోరు



మంత్రి సురేష్‌ సమక్షంలో వైఎస్సార్‌ సీపీలో టీడీపీ, జనసేన కార్యకర్తలు

- తిమ్మపాలెంలో టీడీపీ నుంచి 15 కుటుంబాలకు చెందిన 75 మంది వైఎస్సార్‌ సీపీలో చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్‌

పొన్నలూరు: మండలంలోని తిమ్మపాలెం పంచాయతీలో టీడీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆవుల మనోజ్, జనసేన మండ ఉపాధ్యక్షుడు పెయ్యల రవితో పాటు 15 కుటుంబాలకు చెందిన 75 మంది టీడీపీ కార్యకర్తలు శనివారం వైఎస్సార్‌ సీపీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ మాట్లాడుతూ సీఎం జగన్‌ మోహన్‌ రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌ సీపీ చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో పెయ్యల రవి, ఆవుల మనోజ్, సుంకేశ్వరం శ్రీను, కుర్రా గంగయ్య, గోచిపాతల ఏనోష్, బెజవాడ శ్రీను, బెజవాడ రాజేష్, బెజవాడ నరసయ్య, తాళ్లూరి మల్లికార్జున, బడుగు మహేంద్ర, బడుగు చిన్న, మూలే సుబ్బారెడ్డి, ఆవుల మాల్యాద్రి, గోచిపాతల ఇస్రాయేలు, బెజవాడ యోహాన్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు 75 మంది ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్‌ పల్లపోలు బాలకోటి రెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ పిన్నిక యానాది, కుర్రా శ్రీను, బీఎస్‌ రెడ్డి, సిరిగిరిబాలిరెడ్డి,కల్లూరిమాలకొండయ్య పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు



టంగుటూరులో అవగాహన కల్పిస్తున్న రమణారెడ్డి

టంగుటూరు: అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ఈ నెల 14న ప్రారంభమై శనివారంతో ముగిశాయని అగ్నిమాపక కేంద్రం అధికారి రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాలల్లో, వివిధ రకాల ప్రదర్శనలతో అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఫైర్‌ సిబ్బంది బంగారు బాబు, నాగేశ్వరరావు, పాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణ ముఖ్యం

కొండపి (మర్రిపూడి): సమయస్ఫూర్తితో అగ్నిప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చునని కొండపి అగ్నిమాపక అధికారి సీహెచ్‌ వెంకటరావు అన్నారు. కొండపిలోని స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో శనివారం ప్రజలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక అధికారి సీహెచ్‌ వెంకటరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదంసంభవించకుండా చుట్టుపక్కల ప్రదేశాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలన్నారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాప కార్యాలయానికి సమాచారం అందిస్తే వెనువెంటనే స్పందించి మంటలను అదుపు చేసి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడతామన్నారు.



మాట్లాడుతున్న అగ్నిమాపక అధికారి

మాలకొండ ఆదాయం రూ.7,72,079

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి ఎ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదాయం శనివారం రూ.7,72,079 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.18,800, తలనీలాలు రూ.37,775, ప్రత్యేక దర్శనం రూ.2,00,100, లడ్డూ ప్రసాదాలు రూ.2,04,200, అన్నదానం రూ.2,44,478, రూమ్‌ అద్దెలు రూ.33,200. ఇలా వివిధ విరాళాలు కలిపి రూ.7,72,049 వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం ఆలయ అధికారులు పర్యవేక్షణలో జరిగింది.

నామినేషన్‌ విజయవంతం చేయండి

జరుగుమల్లి: ఈ నెల 22న కొండపి తహసీల్దార్‌ కార్యాలయం వద్ద జరగనున్న నామినేషన్‌ కార్యక్రమాన్ని మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ అన్నారు. మండల పరిధిలోని చింతలపాలెం ఎస్సీ కాలనీలోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లా అనూరాధ నివాసం, తదుపరి గ్రామంలోని చర్చిలో ప్రార్థనలను పాస్టర్‌ కళాధర రెడ్డి నిర్వహించారు. దివంగత సీఎం రాజశేఖర రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌ రెడ్డి బాటలో నడచి, వారి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భగా మంత్రి సురేష్‌ మాట్లాడుతూ నామినేషను ప్రక్రియ పూర్తి అయిన తదుపరి పల్లె పల్లె కార్యక్రమంలో ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు విని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



చింతలపాలెంలో అంబేద్కర్‌కు పూలమాల వేస్తున్న మంత్రి సురేష్‌

కార్యక్రమంలో పిన్నిక శ్రీనివాసరావు, నందనవనం సింగిల్‌ విండో అధ్యక్షుడు కొమ్మాలపాటి మధు, మండల వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు బత్తిన మనోహర్, మండల జేసీఎస్‌ కన్వీనర్‌ తాటికొండ రామచంద్రరావు, ఎంపీటీసీ కసుకుర్తి మల్లీశ్వరి, సచివాలయ కన్వీనర్‌ కసుకుర్తి అశోక్, బద్దిపూడి సురేష్, ఇత్తడి ప్రదీప్‌ పలువురు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలవండి

టంగుటూరు: ప్రజల మేలుకోరే వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి మరోసారి వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ అన్నారు. టంగుటూరు లోని పోతుల చెంచయ్య కాలనీ, బాపూజీ కాలనీ, వెంకటాయపాలాల్లో మంత్రి పల్లె పల్లెకు సిద్ధం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలందరి సంక్షేమం కోసం నవరత్నాల పథకాలు అమలు చేశామన్నారు. 2014 ఎన్నికల్లో పొదుపు సంఘాల మహిళలు, రైతులకు రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేశారన్నారు. వైఎస్సార్‌ సీపీ జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర ఎం



టంగుటూరులో మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌

బీసీ డైరెక్టర్‌ పుట్టా వెంకట్రావు, సూదనగుంట నారాయణరావు, బీనీడి ఉదయకుమార్, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, కొమ్ము కోటేశ్వరరావు, మద్దిరాల వంశీకృష్ణ, తనీరు వీరనారాయణ, పేరూరి కమలాకర్, పుట్టా కోటయ్య, ఎస్కే కాశిం, దేశిరెడ్డి, విన్నకోటి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



గుమ్మళ్లకత్రలో ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజుభార్గవి

వెలిగండ్ల: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. మండలంలోని గుమ్మళ్లకత్ర, మునిలిపల్లి, కమ్మపాడు గ్రామాల్లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజుభార్గవి మాట్లాడుతూ సంక్షమం పథకాల అమలులో పార్టీలకు అతీతంగా సంక్షమ పథకాలు అమలు చేశారన్నారు. వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్‌ గజ్జల వెంకటరడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌ దమ్ము లక్ష్మీ, గోనా సుదర్శనం, నాయకులు వై నాగూర్‌యాదవ్, కె.వెంకట్రామయ్య, యెలిక రమణయ్య, దమ్ము కేశవులు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కీసరి వెంకటరడ్డి, రాయల గురుబ్రమ్మ, సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.